సంపుటి: 4 | సంచిక: 4

మే - జూన్, 2016

# దేవుని స్పర్శ

ఆధ్యాత్మిక ద్విమాస పత్రిక





# “మనస్సులోని మాట”

క్రీస్తుయేసునందు ప్రియులైన వారికి శుభమని చెప్పి వ్రాయునది.

ప్రభువునందు ప్రియులైన స్పర్శ పాఠకులకు శుభములు. దేవుని కృప వలన మీరు క్షేమమని తలచుచున్నాను. క్రమముగా ఈ పత్రికను చదువుచున్న మీకు నా ప్రత్యేకమైన వందనములు. ఎందుకనగా అనేక వ్యయ ప్రయాసలకు ఓర్చి ఈ పత్రికను మీ దగ్గరకు చేర్చుటలో ముఖ్య ఉద్దేశ్యము ప్రతి మనుష్యుడు మేలు పొందవలయును అనునదియే. అయితే మేలు పొందవలయును అంటే చదువుట, తద్వారా విశ్వాసం పొందుట ఎంతో ముఖ్యము.

స్పర్శ పాఠకులైన మీ అందరికి నా హృదయపూర్వకమైన మనవి ఏమనగా దేవునిలో మనం ముందుకు వెళ్లుట లేక ఎదుగుట అనగా దీనులుగా మారుట. ఒకడు ఎంతగా దేవునిలో ఎదుగుతూ ఉంటాడో అంత దీనునిగా మార్చబడతాడు. కానీ నేడు క్రైస్తవ సమాజములో దానికి భిన్నమైన పరిస్థితులు కలవు. కొంచెము దేవునిలో ఎదుగుతూ ఉంటే గర్వం, అహంకారం, స్వనీతి చేత కొట్టుమిట్టాడుచున్నారు. యేసుక్రీస్తు కొండ మీద ప్రసంగములో ఆత్మలో దీనులైనవారు ధన్యులు, పరలోక రాజ్యము వారిది అని చెప్పినట్లుగా దేవుని ప్రజలైన మీలో ప్రతి ఒక్కరు, బ్రదుకు దినములన్నియు దీనత్వమును కాపాడుకొనుటలో శ్రద్ధ కలిగి ఉండమని ఎంతగానో కోరుకొనుచున్నాను. తప్పక దీనులను ఆశీర్వదించి గొప్ప చేసే దేవుడు ప్రభువైన యేసుక్రీస్తు. నేను వెళ్ళే ప్రతి స్థలములో మనుష్యులకు నేర్పించే విషయములలో ముఖ్యమైనది ఇదియే. ఎందుకనగా ఆయన తన దీనత్వం ద్వారా మనకు రక్షణ సిద్ధపరిచాడు. అలాగే మనము కూడా దీనత్వము ద్వారా నశించు అనేకులను ప్రభువు యొక్క రక్షణలోనికి నడిపించగలము.

అట్టి ధన్యత ప్రతి ఒక్కరికి కలుగును గాక !

మీ సహోదరుడు.....



సంపుటి: 4 | సంచిక: 4

మే - జూన్, 2016

# దేవుని స్పర్శ

ఆధ్యాత్మిక ద్విమాస పత్రిక

## ఈ సంచికలో...


- ఒంటరిగా ........ 2
- బైబిల్‌ను చదివి... ........ 5
- మనకొరకు (స్త్రీల ప్రత్యేకం) ........ 6
- సాధు సుందర్ సింగ్ జీవిత చరిత్ర - 46వ భాగము ........ 9
- గమనించు (బాలల శీర్షిక) ........ 11
- నా జీవితంలో చేసిన మేలులు (సాక్ష్యము) ........ 13
- బైబిల్ గొప్పతనం ........ 15
- సులభమైన ప్రార్థన యొక్క శక్తి ........ 17
- తండ్రి హృదయాంతరంగము ........ 19
- గుడ్ అండ్ బ్యాడ్ ........ 21
- బైబిల్ క్విజ్ - 46 ........ 22
- జన్మదిన శుభాకాంక్షలు ........ 23


మా చిరునామా:

ఎపఫ్రా మినిస్ట్రీస్, ప్లాట్ నెం. 1, శాంతి నగర్, వాటర్‌ట్యాంక్ ఎదురుగా,

భాగ్యలత కాలని, వనస్థలిపురం, హైదరాబాద్-70, ఫోన్: 040-2420 2227



# ఒంటరిగా..

బ్రదర్. ఎపఫ్రా

ఒంటరితనం అనే విషయం నేడు ప్రపంచమంతటిని ప్రభావితం చేస్తున్నది. దీనికి అతీతులు ఎవ్వరు లేరు. 21వ శతాబ్దములో ఎదుర్కొనే సమస్యలలో ఒక సమస్య, దీనివలన ఎన్నో విధములుగా మనుష్యులు నష్టపోవడం జరుగుతున్నది. ఒంటరితనంలో నుండి బయటపడుటకు రకరకాల చెడు అలవాట్లు నేర్చుకోవడం నేటి యువత చేస్తున్న పెద్ద పొరపాటు. దాని వలన వారి విలువైన జీవితములను మరియు వారి మీద ఆధారపడిన వారి జీవితములకు ఎంతో అన్యాయం చేస్తున్నారు.

అయితే ఒక విషయం మనం తెలుసుకొనవలయును. ఒంటరితనం మరియు ఏకాంతము అనేవి వేరు వేరు విషయములు. ఒంటరితనం చింతను, నిరాశను, ఆందోళనను మనకు కలిగిస్తే, ఏకాంతము మనకు నెమ్మదిని, ప్రశాంతతను మనల్ని మనం పరీక్షించుకొనే అవకాశాన్ని కలిగిస్తుంది. దానిలో మనము ఆనందించగలము. ఏకాంతముగా అనేది ఇష్టపూర్వకంగా మనుష్యులకు దూరంగా ఉండుట. ఒంటరితనము తృణీకరించబడుట, నిర్లక్ష్యము చేయబడుట విడిచిపెట్టబడుట. ఒంటరితనంలో ఉన్న భయంకరమైన విషయం దాని నుండి పారిపోలేకపోవడం, దానివలన తొందర చేయబడి ఆత్మహత్యకు కూడా పాల్పడేవారు అనేకులు.

బైబిలు గ్రంథములో సృష్టి ప్రారంభములో మనుష్యుడు పతనం కాకముందు మొదట దేవుని దృష్టికి ఒంటరితనము మంచిది కాదు అని అనిపించింది. **మరియు దేవుడైన యెహోవా - నరుడు ఒంటరిగా నుండుట మంచిది కాదు; వానికి సాటియైన సహాయమును వానికొరకు చేయుదుననుకొనెను - ఆది 2:18.** అయినప్పటికి ఆదికాండము నుండి ప్రకటన గ్రంథము వరకు గొప్ప గొప్ప భక్తుల జీవితంలో అనగా యాకోబు, మోషే, యోబు, నెహెమ్యా, ఏలియా, యిర్మీయా, దావీదు నూతన నిబంధనలో ఉన్న యేసుక్రీస్తుతో సహా అందరి జీవితములలోను ఒంటరితనము ఎన్నో సందర్భములలో బాధను, వేదనను కలిగించినది. అయితే వారు దానిలో నుండి దేవుని సహాయముతో విడిపించబడి దీవెనకరమైన వారిగా రూపాంతరం చెందటం జరిగింది.

కీర్తనాకారుడైన దావీదు కీర్తనలు 69:20లో ఇలా అంటున్నాడు. **నిందకు నా**

**హృదయము బద్దలాయెను నేను బహుగా కృశించియున్నాను కరుణించువారికొరకు కనిపెట్టుకొంటినిగాని యెవరును లేకపోయిరి. ఓదార్చువారికొరకు కనిపెట్టుకొంటినిగాని యెవరును కానరారైరి.**

నిందకు తన హృదయం పగిలిపోయిందని తాను కృశించి పోతినని ఎవరైనా కరుణ చూపిస్తారేమో అని చూచినా ఎవ్వరు నాకు లేరు అని చెప్పుచున్నాడు. మన జీవితములో కూడా ఇలాంటి పరిస్థితులు సాధారణమైనవే. దావీదు పైన చెప్పిన మాటలను మనం చూస్తూ ఉంటే మనలో కొందరికి మన జీవితాన్ని గురించి చెప్పినట్లు అనిపిస్తుంది. కొన్ని కొన్ని పరిస్థితులలో అర్థము చేసుకునేవారు, గ్రహించేవారు ఎవ్వరూ కనిపించకపోవటం చాలా సాధారణమైన విషయం. **నేను ఏకాకిని, బాధపడువాడను, నా వైపు తిరిగి నన్ను కరుణింపుము - కీర్తన 25:16**

అయితే ఒంటరితనం ఎంత బాధిస్తుందో, అదే ఒంటరితనంలో నుండి సమాజానికి ఎంతో ఉపయోగకరమైన కార్యములను దేవుడు తన భక్తుల ద్వారా చేయించుకోవడం జరిగింది. బైబిల్‌లో చివరి గ్రంథమైన ప్రకటనలో ఎన్నో అద్భుత సత్యములను అపొ.యోహాను ద్వారా దేవుడు వ్రాయించాడు. ఆ గ్రంథమును వ్రాసిన సమయంలో యోహానును ఎవ్వరితోను మాట్లాడనివ్వకూడదని పత్మాసు ద్వీపములో బంధించడం జరిగింది. ఆ ఒంటరితనం కోటానుకోట్ల మంది జీవితాలకు ప్రయోజనకరముగా మారింది. అలాగే అపొ.పౌలు తన చివరి దినములలో జైలులో గడపడం జరిగింది. అక్కడ నుండి ఉత్తరములు వ్రాస్తూ, **నేను మొదట సమాధానము చెప్పినప్పుడు ఎవడును నా పక్షముగా నిలువలేదు, అందరు నన్ను విడిచిపోయిరి -2 తిమోతి 4:16 అని చెప్పడం జరిగింది.**

అందరు తనను విడిచి పోయిరి అని చెప్పడం మనం చూస్తున్నాం. ఒంటరితనముకు వాళ్ళు వీళ్ళు అనే తేడా ఏమీ ఉండదు, అందరి జీవితంలో ఏదో ఒక సమయంలో ఈ పరిస్థితులలో నుండి వెళ్ళవలసినవారే అయితే ముఖ్యముగా దేవుని దృష్టిలో, మనుష్యుల దృష్టిలో గొప్ప వారైన వ్యక్తులలో సహితము ఈ అనుభవముల నుండి వెళ్ళడం మనం గమనించవచ్చు. గొప్ప గొప్ప పురుషులు, స్త్రీలు ఎందరో వారి జీవిత అనుభములలో వాటిని ప్రస్తావిస్తూ ఉంటారు. మిషనరీ పితామహుడు అని పిలుచుకొనే విలియం కేరీ జీవితంలో ఇంటి నుండి దూరంగా వచ్చి, ఎంతో కష్టపడి, చివరికి తన కష్టమంతటితో సంపాదించిన ప్రింటింగ్ మిషన్ కాలిపోయినప్పుడు, ఎవ్వరు తన పరిస్థితులను అర్థం చేసుకునేవారు లేని భయంకరమైన ఒంటరితనంలో ఉన్నప్పుడు దేవుని మహా కృప వలన కాపాడబడి నేడు కొన్ని కోట్ల మందికి వారి మాతృ భాషలో బైబిల్ చదువుకునే అవకాశాన్ని కలిగించాడు. ఈ పుస్తకాన్ని చదువుతున్న మీరు ఎన్నడూ నాకు ఎవరూ లేరు అన్న భావం మీ



హృదయాలలో స్థిర నివాసం ఏర్పరచుకొనకుండా చూచుకొనవలెను. ఒంటరితనం అనేది అనేక సందర్భములలో మానసిక సమస్య మాత్రమే. ఒక వ్యక్తి ఎంతమందితో కలిసి ఉన్నప్పటికి వారందరూ ఎల్లప్పుడూ అతనితో ఉండలేరు. కానీ ఒంటరిగా ఉన్న ఒక మనుష్యుడు సమాజములో తన చుట్టూ ఉన్న మనుష్యులకు మేలు చేస్తూ ఉండడం ద్వారా అనేకులతో కలిసి జీవించువాని కంటే ఎంతో ధైర్యంగా ఉండగలడు. ఈ తరంలో మన మధ్య నివసించి, తన జీవితమును ముగించిన మదర్‌థెరీసా ఈ విషయంలో మనందరికి మాదిరియైయున్నది. ఆమె ఒక్కటే అయినప్పటికీ, ఆమె చేసిన కార్యముల ద్వారా ఒంటరితనము అనే బాధతో కూడిన భావనతో బ్రతుకుచున్న అనేకులకు సహాయం చేయడం జరిగింది. ఒంటరితనముతో జీవిస్తున్న ఆమె ఆలోచనలలో కలిగిన మార్పు ద్వారా ఎంతోమందికి ఆశీర్వాదకరముగా ఉండడం మనకు కనిపిస్తుంది.

**నేను తండ్రిని వేడుకొందును, మీ యొద్ద ఎల్లప్పుడు నుండుటకై ఆయన వేరొక ఆదరణకర్తను అనగా సత్యస్వరూపియగు ఆత్మను మీకనుగ్రహించును - యోహాను 14:16**లో వ్రాయబడినట్లుగా మన కొరకు ఎల్లప్పుడూ, అన్ని పరిస్థితులకు సరిపోయిన ఆదరణకర్త ఉండుట మన ధన్యత. లోకంలో ఉన్న మరి ఎవ్వరికి లేని భాగ్యము క్రీస్తునందు విశ్వసించిన వారికి ఆయన అనుగ్రహించాడు.

కాబట్టి ప్రియమైన దేవుని పిల్లలారా మీ జీవితంలో మీరు ఎలాంటి పరిస్థితులలో ఉన్నప్పటికీ అధైర్యపడకండి. ఒంటరితనం అనేది దేవుడు లేనివారికి భయంకరమైనది కాని దేవుని తెలుసుకొని ఆయనను అంగీకరించిన మనకు మేలుగా, క్షేమముగా ఆశీర్వాదముగా మార్చబడింది. ఆయన భక్తులైన ప్రతి ఒక్కరు ఒంటరితనములో నుండి లోకానికి ప్రయోజనకరమైన కార్యములు చేసేవారిగా మార్పు చెందినారు.



# బైబిల్‌ను చదివి...

క్లోరోఫాం అనే మత్తుమందును కనుగొన్న శాస్త్రజ్ఞుడి పేరు జేమ్స్ సింప్సన్, ఇతను 1811 జూన్ 7న స్కాట్లాండ్ దేశములో జన్మించాడు. ఇతను క్లోరోఫాం కనిపెట్టక ముందు ఎవరికైనా ఆపరేషన్ చెయ్యాలంటే రోగిని నలుగురు, ఐదుగురు బలవంతంగా పట్టుకొని ఆపరేషన్ చేసేవారు, రోగికి మత్తు ఇవ్వనందున, ఎక్కువ శాతం ఆపరేషన్లు విఫలం అయ్యేవి. అయితే జేమ్స్ సింప్సన్ 1847లో క్లోరోఫాం కనిపెట్టిన తరువాత వైద్య రంగంలో ఆపరేషన్లు (శస్త్రచికిత్స) చెయ్యడం సులభం అయ్యింది.

ఇంత గొప్ప మందును కనిపెట్టిన ఈయనకు సన్మానం చేస్తుండగా, కొందరు వ్యక్తులు జేమ్స్ సింప్సన్ గారు మీకు ఈ ఆలోచన ఎలా వచ్చింది? దీనిని మీరు ఎలా కనిపెట్టగలిగారు? అని అడిగారు. దానికి జేమ్స్ సింప్సన్ ఇచ్చిన సమాధానం అందరిని ఆశ్చర్యపరచినది.

నేను బాల్యం నుండి దైవభయం, భక్తి కలిగినవాడను గనుక ప్రతిరోజు బైబిలు చదువుట వాడుక. బైబిలు చదువుట, ప్రార్థన లేకుండా నేను ఏ పని చెయ్యను. అదే విధముగా ఒకరోజు ఆదికాండం చదువుచుండగా దేవుడు ఆదాముకు చేసిన ఆపరేషన్ గురించి చదివాను.

అప్పుడు దేవుడైన యెహోవా ఆదామునకు గాఢనిద్ర కలుగజేసి అతడు నిద్రించినప్పుడు అతని ప్రక్కటి ఎముకలలో ఒక దానిని తీసి ఆ చోటును మాంసముతో పూడ్చి వేసెను. (ఆది2:21)

ఈ మాటలు చదివినప్పుడు నాలో ఒక ఆలోచన పుట్టింది దేవుడు ఆదాముకు చేసిన ఆపరేషన్లో మొదటిగా ఆదాముకు గాఢనిద్ర కలుగజేసాడు, గనుక ఆపరేషన్ చేయవలసిన రోగికి ముందుగా గాఢనిద్ర కలుగజేయాలి. అలా గాఢనిద్ర కలుగజేయడానికి ఏదైనా మందు కనుగొంటే వైద్యరంగములో ఆపరేషన్ సులభం అవుతుంది అని ఆలోచించి కొన్ని మూలికల ద్వారా క్లోరోఫాం అను మత్తు మందును కనిపెట్టాను.

నేను క్లోరోఫాంను కనిపెట్టుటకు ప్రథమ కారణం "పరిశుద్ధ గ్రంథము" చదువుటయే. బైబిలు నేను చదవకపోయి ఉంటే, క్లోరోఫాం కనిపెట్టేవాడిని కాదు అని చెప్పాడు. దేవునికే మహిమ కలుగును గాక. ఆమేన్.

# మనకొరకు

**-సిస్టర్ విజయ**

యేసుప్రభువు సిలువ వేయబడుటకు వెళ్తూ అంత శ్రమలోనూ అక్కడ ఉన్న స్త్రీలను చూచి, ఎంతో ప్రేమతో పలికిన మాట. **- యెరూషలేము కుమార్తెలారా నా నిమిత్తము ఏడ్వకుడి, మీ నిమిత్తమును మీ పిల్లల నిమిత్తమును ఏడ్వుడి - లూకా 23:28**



క్రైస్తవ జీవితం ఒకపోరాటం, అనుక్షణం సాతాను మన మీద దాడి చేస్తూ ఉంటాడు. విశ్వాసం, ప్రార్థన, సాక్ష్య జీవితముల నుండి ప్రక్కకు తొలగించాలని మనలను కవ్విస్తూ ఉంటాడు. దేవుని వాక్యమును ధరించి విశ్వాసం, ప్రేమ, నిరీక్షణ నిండిన హృదయము లతో ప్రార్థిస్తూ రక్షణ ప్రాకా రములలో నిలిచి ఉన్నప్పుడు అపవాది మనలను ఏమియు చేయలేడు. దేవుని సన్నిధిలో వేడుకొనుట వలన మాత్రమే ప్రతి స్థితి నుండి పైకి లేవనెత్తబడి, హృదయములో నెమ్మది పొందగలము. అందుకే ఆయన మన నిమిత్తము, మన పిల్లల నిమిత్తము ఏడ్వమని చెప్పారు.

మనము సిలువలో ఆయన పొందిన శ్రమ, వారు ఆయనకు చేసిన అవమానములను, గాయములను బట్టి హృదయంలో ఆవేదన చెందుతూ, బాధపడతాము కానీ మన జీవితములో నిందలు, అవమానములు, శ్రమలు, కలిగినప్పుడు ఎంతో కృంగిపోతాము. ఆ సమయంలో సిలువలో శ్రమ పొందిన ఆయనను జ్ఞాపకం తెచ్చుకుని ఆయన సన్నిధిలో వాటి నిమిత్తము వేడుకొని, ధైర్యం తెచ్చుకొని విశ్వాసంతో ముందుకి వెళ్ళాలి.

దేవుడు యేసుప్రభువుని ఈ లోకములోనికి పంపుట ద్వారా ఆయన మన యందు ఉంచిన ప్రేమ ప్రత్యక్ష పరచబడెను. కుటుంబములలోని వారే మన నిమిత్తము ప్రాణము పెట్టడానికి ఇష్టపడని స్థితిలో ఆయన మన నిమిత్తము ప్రాణము పెట్టెను గనుక దీని వలన ప్రేమ యెట్టిదని తెలిసికొనుచున్నాము. ఆ విధముగానే సంఘమైయున్న క్రీస్తు శరీరములో సహోదరుల నిమిత్తము ప్రాణము పెట్టబద్దులమైయున్నాము. ప్రాణము పెట్టేంతగా కాక పోయిననూ, కనీసం తోటివారిని కూడా సహించుకొనని స్థితిలో నేడు మనలో అనేకులము ఉన్నాము. తోటి వారిని సహించుకోలేక, క్షమించలేక నేను దేవుని ప్రేమిస్తున్నాను అని

చెప్పుకుంటే మనలను మనము మోసపరుచుకున్నట్లు. అందుకే సిలువ మీద శ్రమ పొందారు అని ఆయన నిమిత్తం ఏడ్చేవారముగా కాక మన కొరకు ఆయన చూపిన ప్రేమను ఇతరులకు చూపుటకు, సహించుకునే మనస్సు కొరకు దేవుని సన్నిధిలో వేడుకొనవలెను.

**మీ నిమిత్తము ఏడ్వుడి :-**

మొట్టమొదటగా వ్యక్తిగతంగా ఆత్మీయజీవితంలో కలుగుచున్న తొందరలు కూడా అనేకం. అపవాది గర్జించు సింహము వలె ఎవరిని మ్రింగుదునా? అని తిరుగులాడు చుండగా, వాడి నోటి నుండి తప్పించబడి, క్రీస్తు సరళత నుండి తప్పిపోకుండా కాపాడబడు నట్లుగా దేవుని సన్నిధిలో ప్రార్థించాలి. **మరియు ఆదాము మోసపరచబడలేదు కాని స్త్రీ మోసపరచబడి అపరాధములో పడెను అని 1 తిమోతి 2:14లో చెప్పబడినట్లుగా** హవ్వ దేవుడు తినవద్దు అని చెప్పిన పండుని ఆజ్ఞను మీరి తినునట్లుగా చేసిన శరీరాశ, నేత్రాశ, జీవపుడంబముల నుండి మనము విడిపించబడాలని దేవునిని వేడుకోవాలి.

**"జ్ఞానవంతురాలు తన ఇల్లు కట్టును"** అన్న మాట ప్రకారము మన కుటుంబములు దేవునిలో కట్టబడాలంటే ఆయన అనుగ్రహించు జ్ఞానము మనకు అవసరమై యున్నది. జ్ఞానము దేవుని అడుగవలెను. ఆయన ఎవనిని గద్దింపక అందరికిని ధారాళముగ దయ చేయువాడు అనేకసార్లు మనము ఊహించని సంఘటనలు పెనుగాలుల వలె మన మీదకు వచ్చి ఉక్కిరి బిక్కిరి చేస్తూ ఉంటాయి. కుటుంబములలోని ఆర్థిక సమస్యలు, ఆరోగ్య సమస్యలు, మారుమనస్సు లేని కుటుంబ సభ్యుల సమస్యలు కావచ్చు. ఏ సమస్య, ఏ విధంగా కలిగిననూ దేవుని సన్నిధిలో మన నిమిత్తము వేడుకొనుట ద్వారా నిశ్చయముగా ఆయన జ్ఞానమును, కృపను, శోధనలలో దయచేస్తారు.

**మీ పిల్లల నిమిత్తము ఏడ్వుడి :-**

దేవుడు మనకి అనుగ్రహించిన మన పిల్లల యొక్క జీవితముల కొరకు ఆయన సన్నిధిలో వేడుకొనవలసిన తల్లులమై ఉండాలి.

బైబిల్ గ్రంథములో ఒక స్త్రీని మనము చూచినప్పుడు ఆమె పేరు వ్రాయబడలేదు కానీ తూరు సీదోనుల ప్రాంతం నుండి వచ్చిన కనాను స్త్రీ అని చెప్పబడినది. ఆమె కుమార్తె దయ్యము పట్టి బహుబాధ పడుచుండగా ఆమె యేసుప్రభువు వద్దకు వచ్చి దావీదు కుమారుడా కరుణింపుము అని కేకలు వేయుచున్నది. అయిననూ యేసయ్య ఆమెతో ఒక్కమాట కూడా చెప్పక ఇశ్రాయేలు ఇంటి వారై నశించిన గొర్రెల యొద్దకే గాని మరి యెవని యొద్దకు నేను పంపబడలేదు అనెను. అయినా ఆమె విడువక వచ్చి ఆయనకు మ్రొక్కి



ప్రభువా సహాయం చేయమని వేడు కుంది. అందుకు ఆయన పిల్లల రొట్టె తీసికొని కుక్క పిల్లలకు వేయుట యుక్తము కాదు అనెను. ఆమె కుక్కపిల్లలు కూడా తమ యజమానుల బల్ల మీద నుండి పడు ముక్కలు తినును గదా! అని చెప్పెను. అప్పుడు యేసు అమ్మా! నీ విశ్వాసము గొప్పది, నీవు కోరినట్టే నీకు అవును గాక అని ఆమెతో చెప్పెను. ఆ గడియలోనే ఆమె కుమార్తె స్వస్థత నొందెను.

చూశారా! ఆ స్త్రీ కుక్కపిల్లలు అని అన్నా కానీ విడువక దేవుని సన్నిధిలో వేడుకుంటూనే ఉన్నది. ఆమె కన్నుల ముందు తన కుమార్తె బాధ ఒక్కటే కనబడుచున్నది. దాని నుండి విడిపించబడాలనే తపన దేవుని నుండి గొప్ప స్వస్థతను పొందుకునేలా చేశాయి. ఇక్కడ దేవునికి సహాయం చేయకూడదు అనే మనస్సు కాదు కానీ, ఆమె యొక్క విశ్వాసమును, గోజాడే స్థితిని పరీక్షించి, ఒక గొప్ప అద్భుతమును దేవుడు జరిగించారు.

ప్రియ సహోదరీ! సిలువలో శ్రమపడుతు కూడా మన కుటుంబముల కొరకు, పిల్లల కొరకు ఎంత శ్రద్ధ, ప్రేమని కలిగి ఉన్నారో కదా! ఇట్టి ప్రేమ మన కుటుంబములో సంఘములో కనుపరుస్తూ, మన అవసరతల కొరకు దేవుని సన్నిధిలో వేడుకునే వారిగా ఉందాము.

అట్టి కృపను దేవుడు మనకు దయచేయును గాక!



# సాధు సుందర్ సింగ్ జీవిత చరిత్ర

**- సీరియల్ 46వ భాగము**

సుందర్ పూర్తిగా దక్షిణాదికి వస్తున్నాడని తెలిసి దక్షిణాది ప్రజలు పెద్ద గుంపుగా చేరి ఎంతో ఆశతో ఆయన కోసం ఎదురు చూస్తుండినారు. ఈ ప్రాంతములకు తనను ఆహ్వానించిన మిషనెరీ కోసం సుందర్ కన్నులు అటు, ఇటు పరిగెట్టుచుండినాయి. ఆర్థరు దంపతులను ముఖాముఖిగా కలుసుకొనక పోయినప్పటికిని వారిచ్చిన ఆహ్వానము సుందర్‌కెంతో ప్రోత్సాహాన్నిచ్చింది.

ఆర్థర్ పార్కర్, ఆయన సతీమణి రిబ్కా పార్కర్ 30 సంవత్సరాలుగా భారతదేశములో ఉంటూ భారతీయులను ఎంతో ప్రేమించారు. సాధువును గూర్చి విన్న తరువాత ఆయనను కలుసుకోవాలన్న ఆశ గలవారైనారు. సుందర్‌ను తమ గృహానికాహ్వానించిన కొద్ది నిమిషములలోనే రిబ్కా పార్కర్‌కు ఆయనంటే ఎనలేని ప్రేమ, గౌరవం ఏర్పడినాయి. సుందర్ త్రివేంద్రంలో ఉండిన రెండు మూడు దినాలలో కూటములతోను, వ్యక్తులను, గుంపులను కలుసుకోవడంతోనే సమయమంతా అయిపోవుచున్నది. అందువలన మధ్య మధ్యలో దొరికిన కొద్ది సమయములోనే తల్లి వలె అతనికి సపర్యలు చేసింది రిబ్కా. తగిన సమయమునకు భోజనం అందించడం అతని గదికి కావలసినవన్నీ ఏర్పాటు చేయడం మొదలైనవన్నీ ప్రత్యేక శ్రద్ధతో చూచుకొన్నది. ఏమైనా కావాలని అడుగుతాడేమోనని ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండేది. త్రివేంద్రం నుండి సుందర్ వెళ్లిపోయిన తరువాత ఆ మధురమైన దినములకు చిహ్నంగా ఓ చిన్న బహుమానమును పంపిస్తూ ఓ ఉత్తరం వ్రాసింది రిబ్కా. ఆ రీతిగా వారి మధ్య ఉత్తర ప్రత్యుత్తరాలారంభమై ఎంతో కాలం కొనసాగాయి. మూడవ ఉత్తరాన్నైతే "ప్రియమైన అమ్మకు..." అంటూ ప్రారంభించాడు సుందర్. ఇక అప్పటి నుండి ఆమెను తన తల్లిగానే యెంచాడు సుందర్. శారీరకంగాను, ఆధ్యాత్మికంగాను తల్లిలేని లోటును తీర్చింది రిబ్కా. సుందర్ జీవితములో ఇలాంటి భాంధవ్యం మరొకటి లేదు. దేవునితో ఏకాంతంగా గడపాలనే ఆశ, సృష్టిలోని వైవిధ్యాన్ని, సౌందర్యమును తిలకించడంలోని ఆనందమును అనుభవించాలనే కోరిక ఇవన్నీ ఉండినను మానవుల సహవాసమును కోరే సహజమైన మానవ ప్రవృత్తి సుందర్‌లోనూ ఉంది. అతనికి ఎందరో స్నేహితులున్నా కొందరినైతే అన్నా లేక తమ్ముడు అనేవాడు అయితే

సుందర్ అమ్మా అని రిబ్కా పార్కర్‌ను మాత్రమే పిలిచాడు.

త్రివేంద్రం నుండి ఉత్తరంగా ప్రయాణించి తిరువాన్కూర్‌కి ఉత్తరంగా ప్రవహించే నది మలుపులో ఉన్న ద్వీపములో ప్రతి సంవత్సరం వేసవిలో జరిగే మార్తోమా సిరియన్ వారి మహా సభలకు వెళ్లాడు. దాదాపు 20,000 మందికి సరిపడే ఏర్పాట్లు చేశారు. ప్రతి ఉదయాన్నే సంధ్యకాలపు నిశ్శబ్దాన్ని చీల్చుకుంటూ దేవునికి స్తోత్రము కలుగును గాక దేవుని కుమారునికి స్తోత్రము కలుగును గాక అని ఒకడు కేకలు వేస్తూ ఆ ఆవరణం చుట్టూ తిరుగుతాడు. లేచి ప్రార్థించండి అనే దానికిది సూచన దానితో అచ్చటి ప్రజలందరూ లేచి పెద్దగా మొరలిడుతూ ప్రార్థన మొదలు పెడతారు. కొద్ది సేపట్లో వారి ప్రార్థనలు ముగిసిపోతాయి. స్త్రీలందరు తెల్లని దుస్తులతో ఓ ప్రక్కన కూర్చున్నారు. ముందు భాగమున రెండవ ప్రక్కన పిల్లలు, పురుషులు కూర్చున్నారు. వీరి మధ్య ప్రసంగ వేదిక నమర్చారు. దానిపైనున్న రెండు ఆసనములతో ప్రకాశమానమైన ఎర్రని వస్త్రములు, బంగారు బెల్టులు, సాంప్రదాయసిద్ధమైన తల టోపీలు ధరించుకొని ఇద్దరు బిషప్పులు ఆసీనులైనారు. వీరికి ముందు సంఘ సహాయకులు నేలపై కూర్చున్నారు. వీరికి ముందు మన సుందర్ కూడా నేల పైనే కూర్చున్నాడు. ఈ కూటములు సుందర్‌ని ఎంతో కదిలించి వేశాయి. దక్షిణ భారతదేశములో పెద్ద సంఖ్యలోనే క్రైస్తవులున్నారని సుందర్ విన్నాడు. త్రివేంద్రం సభల్లో వందలాది మంది క్రైస్తవులను చూచాడు. అయితే ఈ మార్తోమా సిరియన్‌వారి సభలకు వచ్చిన జనసమూహమును చూచి పులకరించిపోయాడు సుందర్. సభలు ముగింపుకు వస్తుండడంతో ప్రజల సంఖ్య రోజు రోజుకి పెరిగిపోయింది. మలబార్‌లోని చరిత్రాత్మకమైన సిరియన్ సంఘం వారి ఈ సభలకు ఇలా తండోపతండాలుగా ప్రజలు రావడం ఇప్పుడే కాదు గాని శతాబ్దములుగా జరుగుచున్నదేనని ఆ తరువాత సుందర్ తెలిసికొన్నాడు. మలబార్ సిరియన్ సంఘమును యేసుప్రభువు శిష్యుడైన తోమా స్థాపించాదని చెప్తుంటారు. ఆ తరువాత కాలంలో వీరు జాకో బైట్‌లుగాను, మార్‌తోమాలుగాను విడిపోయారు.

(ఇంకా ఉంది)

సేకరించబడింది


**ఎపఫ్రా మినిస్ట్రీస్ - వనస్థలిపురం**

ఆదివారం ఆరాధన సమయం ఉదయం 10 గం.లకు

వర్డ్ & డీడ్ స్కూల్ (హయత్ నగర్) NH-9,

ఛాపెల్ ఆడిటోరియం నందు జరుగును.

అందరూ ఆహ్వానితులే....!

వివరములకు:

9666666249 | 040-24202227



# గమనించు

హాయ్ పిల్లలూ! ఎలా ఉన్నారు? హాలీడేస్ కదా బాగా ఎంజాయ్ చేస్తున్నారా? హాలీడేస్ లో ఎంజాయ్ చేయాలని ప్రతి విద్యార్థి కోరుకుంటారు. క్రొత్త క్రొత్త ప్రదేశాలు చూడాలని ఉవ్విళ్లూరుతూ ఉంటారు. అమ్మమ్మ, నాయనమ్మల ఇంటికి వెళ్ళి చేసే అల్లరి... బంధువుల ఇంటికి వెళ్లినప్పుడు క్రొత్త స్నేహాలు ఇవన్నీ స్వీట్ మెమోరీస్‌గా మిగిలిపోతాయి.

హాలిడేస్ లో ఎక్కువ టైం తల్లిదండ్రులతో గడపటానికి, అలాగే బైబిలు చదువుకోవటానికి, దేవునితో గడపటానికి టైం దొరుకుతుంది. "తల్లిదండ్రులను సన్మానించుము అప్పుడు దీర్ఘాయుష్మంతుడవగుదువు" అని బైబిలు చెప్పుచున్నది. మీ పేరెంట్స్ మీకోసం ఎంత కష్టపడుతున్నారో తెలుసుకోవటానికి ఇప్పుడు చక్కని అవకాశం దొరికింది కదా? వారిని గమనించి తెలుసుకోవలసిన విషయాలు ఎన్నో ఉన్నాయి.

నేడు సమాజంలో మనుష్యుల మధ్య ఆర్థిక సంబంధాలే కనబడుతున్నాయి. మానవ, ఆత్మీయ అనుబంధాలు అదృశ్యమైపోతున్నాయి. తల్లిదండ్రులు ఎంత కేర్ తీసుకుంటున్నారో పిల్లలు అంత తప్పుగా అర్థం చేసుకుంటున్నారు. మా పేరెంట్స్ చాలా స్ట్రిక్ట్ మీ పేరెంట్స్ చాలా మంచివాళ్ళు అని కంప్లైంట్ చేయడం. ఎదుటివారి దుస్తులను బట్టి, అలంకరించుకునే ఆభరణాలను బట్టి, నివసించే గృహం, ప్రయాణించే వాహనం ఆధారంగా అంచనా వేసి గౌరవించడం చేస్తున్నారు. కానీ అంతర్గుణాలను గౌరవించటం నేర్చుకున్నవారు చాలా ప్రయోజకులు అవుతారు అందరి ప్రేమాభిమానాలు పొందుకుంటారు.

చిన్నతనంలోనే తల్లిదండ్రులను కోల్పోయిన నిరుపేద బాలుణ్ని ఒక బీదవృద్ధురాలు చేరదీస్తుంది. ఆమె పొలాల్లో పనిచేసి కొన్ని గోధుమలు సంపాదించి, వాటితో రొట్టెలు తయారు చేసి, అవి అమ్ముతూ జీవనం సాగిస్తుంటుంది. ప్రతిరోజు కాలే ఎర్రని బొగ్గుల మీద నుంచి రొట్టెలని తీసే క్రమంలో ఎన్నోసార్లు ఆమె చేతి వేళ్లు కాలటం, బాధపడటం చూస్తాడు ఆ బాలుడు. కానీ ఏమీ చేయలేని నిస్సహాయ స్థితి. పొరుగు గ్రామంలో పెట్టిన ఎగ్జిబిషన్‌కు పిల్లలంతా వాళ్ళవాళ్ళ తల్లిదండ్రులతో వెళ్ళి నచ్చినవి కొనుక్కొని తిరిగిరావడం చూస్తాడా

బాలుడు. బాలుని కళ్ళలోని ఆశను అర్థం చేసుకొన్న ఆ వృద్ధురాలు రొట్టెలమ్మిన డబ్బులు ఇచ్చి నచ్చినవి కొనుక్కోమని చెబుతుంది. ఎంతో ఉత్సాహంతో ఎగ్జిబిషన్‌కు వెళ్లిన ఆ బాలుడు.... ప్రతి దుకాణంలోనూ ఒక వస్తువు కోసం అడుగుతున్నాడు. చివరకు ఒక దుకాణంలో దాన్ని కొనుక్కొని వస్తాడు. వృద్ధురాలు "నీకు నచ్చింది కొనుక్కున్నావా?" అని ఆ బాలుడ్ని అడుగుతుంది. దీనికి ఆ బాలుడు 'ఓ' అని తాను తెచ్చిన వస్తువును ఆమె చేతిలో పెడతాడు. ఆ వస్తువును చూసి ఉద్వేగంతో ఆమె కళ్లు వర్షించాయి. కాలే రొట్టెలను పొయ్యిమీద నుంచి తీయటానికి ఉపయోగించే 'చిమేటా'(ప్లక్కర్) ఆ బాలుడు తెచ్చిన వస్తువు. అదేమిటి నీకిష్టమైనది కొనుక్కోమంటే ఇది కొనుక్కొచ్చావు ? అని అడుగుతుంది. నీ చేతివేళ్లు కాలకుండా చూడటమే నా కిష్టమైనది. దానికి అవసరమైందే తెచ్చాను అంటాడా బాలుడు. ఎంతటి గొప్ప సంస్కారం ఆ బాలునిది. ఆ వృద్ధురాలు చూపిన మానవత్వం అతనిలో ఎంత కృతజ్ఞతాభావాన్ని నింపకపోతే అతడు అలా ప్రతిస్పందిస్తాడు ?

చూశారా పిల్లలూ ! ఆ బాలుడు తనను చేరదీసిన తల్లికి కృతజ్ఞత కలిగి ఉన్నాడు. తను ఎన్నో బొమ్మలు కొనుక్కోవచ్చును కానీ వాటి కంటే ఆ తల్లిశ్రమను తీర్చాలనుకున్న అతని ఆలోచన ఎంతో గొప్పది. నేటి పిల్లలూ !!! తల్లిదండ్రులను సన్మానించటం కాదు కదా, కృతజ్ఞత కూడా చూపించలేకపోతున్నారు. ఈ హాలీడేస్‌లోనైనా మీ పేరెంట్స్ ఎంత కష్టపడుతున్నారో గమనించి వారికి మీ చేతనైన సహాయం చేయండి.

చివరిగా ఒక్క మాట... ఇప్పుడు ఎండలు బాగా ఉన్నాయి ఉదయం 10 గంటలు దాటితే ఎండ తీవ్రముగా ఉంటుంది. బయట తిరగవద్దు. ఇంట్లో టి.వి పై దృష్టిపెట్టి సమయం వృథాచేసుకోకండి. బైబిల్‌లో అర్థం కాని వాటిని పెద్ద వాళ్ళని అడిగి తెలుసుకోవటం, లైబ్రరీ బుక్స్ చదవటం, ఇలా చేయటం వలన సమయం వృథా కాదు. దేవుని ఉద్దేశ్యాలు తెలుసుకోగలుగుతారు. బైబిల్ ని అవగాహన చేసుకోవటానికి మంచి అవకాశం ఈ సమయం.

కాబట్టి నా ప్రియమైన పిల్లలారా! ప్రతి ఒక్కరినీ దేవుడు వాడుకోవాలని ఆశపడుచున్నాడు. దేవుడు మన కొరకు నియమించిన పనులు మన ద్వారా జరగకుండా సమయం వ్యర్థము అయిపోయేటట్లు చేస్తాడు అపవాది. దేవుడు మీ ద్వారా పని చేయాలంటే సమయమే ప్రాముఖ్యము. సమయము వ్యర్థము కాని వారిద్వారా దేవుడు పని చేస్తాడు. మీలో చాలామందిని దేవుడు వాడుకోవాలని ఆశపడుచున్నాడు. కానీ మీకు సమయం లేదు. అందుకే వేసవి కాలములో, ఈ హాలీడేస్ లో ఎక్కువ సమయం దేవునితో గడుపుతారని ఆశిస్తూ ప్రేమతో....

మీ అక్కయ్య

అప్పగించారు. ప్రతి ఆదివారము నేను, నా కుటుంబము దేవుని మందిరమునకు వెళ్ళేవారము. దైవసేవకులు మరియు పరిచర్యలోని సహోదరులు, సహోదరీలు ధైర్యం చెప్తూ ఉండేవారు. తరువాత 2008 మేనెలలో నేను, నా భార్య రక్షణ పొందాము.

నా అజ్ఞానము వలన కుటుంబములో అనగా భార్యా, భర్తల మధ్య సమస్యలు వచ్చినప్పటికి దైవసేవకులు చెప్పుచున్న వాక్యములు, సంఘస్తుల ప్రార్థనల ద్వారా విడిపించబడ్డాము. సరియైన జ్ఞానము లేని నాకు, ఎవ్వరితోనూ సరిగా మాట్లాడడం రాని నాకు దైవసేవకుల మాటలు, ప్రార్థనల ద్వారా కుటుంబమును, షాప్‌ని నడిపించుకోడానికి తగిన జ్ఞానముని దేవుడు దయచేశారు. అంతేకాక ఒక షాప్‌నే కాకుండా మరియొక షాప్ పెట్టుకోడానికి కృపని చూపిన దేవునికి స్తోత్రములు. చదువుల విషయములో పిల్లలకు విశేషమైన ఆయన జ్ఞానముని అనుగ్రహించారు. మా పాప మారుమనస్సు పొంది, రక్షించబడి విశ్వాసముతో జీవించడానికి కృప చూపారు. బీ.టెక్‌లో ఫ్రీ సీట్ పొంది చదువుకోడానికి సహాయం చేశారు. నా భార్య ఆరోగ్య విషయములో కూడా చాలా తొందరలు కలిగినప్పుడు జనవరి 26 ఉపవాస ప్రార్థనలో ముట్టి, స్వస్థపరిచి, నెమ్మదిని కలుగజేశారు.

పరిస్థితులనుబట్టి జీవితము మీద నిరాశతో నిరీక్షణ లేకుండా మరణమే శరణ్యం అనుకున్న నాకు మరల జీవితం మీద ఆశ కలిగించిన దేవునికి ఎన్ని స్తుతులు చెల్లించినను ఋణస్తుడినే. నన్ను, నా కుటుంబమును రక్షించి, బలపరిచి, గొప్ప మార్గమును చూపి, మంచి పరిచర్యను, దైవసేవకులను అనుగ్రహించిన దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించుకుంటున్నాను. మమ్ములను ఆదరించి, ధైర్యపరచుచున్న దైవసేవకులకు, సహోదర, సహోదరీలకు కృతజ్ఞతలు.

నన్ను రక్షించిన ఆ రక్షకుని కొరకు చివరి శ్వాస వరకు కుటుంబమంతా జీవించాలని మా కొరకు ప్రార్థించగలరు.

# బైబిలు గొప్పతనము

బైబిలులో **66 పుస్తకాలు, 1189 అధ్యాయాలు,**
**31,173 వచనములు, 7,74,746 పదాలు** ఉన్నాయి.

**1. లోకంపై బైబిలు ప్రభావం :**

✦ బైబిలు అనేక రాజ్యములను, అనేక రాజులను ప్రభావితం చేస్తుంది.

✦ అమెరికా రాజ్యాంగం బైబిలు సూత్రాలపై కట్టబడినది

✦ మన భారతదేశమునకు స్వాతంత్ర్యమును తీసుకొని వచ్చుటలో మహాత్మా గాంధి కొండ మీద యేసు చేసిన ప్రసంగం నుండి కొన్ని సూత్రాలు తీసుకొని వాడుకున్నాడు.

**2. బైబిలు విశిష్ఠత :**

✦ ప్రింటింగ్ మెషీన్ కనుగొన్న తరువాత ప్రచురణ చేయబడిన మొట్టమొదటి పుస్తకం బైబిలు.

✦ బైబిలు 40 కంటె ఎక్కువమంది రచయితలతో (వేరు వేరు ప్రాంతాల నుండి వేరు వేరు సమయాలలో ఉన్నవారు) వ్రాయబడింది.

✦ బైబిలు వలె మరి ఏ పుస్తకము కూడా అనేక భాషలలో తర్జుమా చేయబడలేదు.

✦ బైబిలు కవర్ చేసిన (కొన్ని వందల సం॥ల) చరిత్రను ఏ పుస్తకము కలిగి యుండలేదు.

✦ బైబిలు వలె మరి ఏ పుస్తకము అంతగా అమ్ముడు పోలేదు

✦ బైబిలు వలె మరి ఏ పుస్తకములోను అంత అధికమైన ఐక్యత భావం లేదు.

**3. బైబిలు నిజాయితీ :**

బైబిలు భక్తులు చేసిన భక్తి జీవితమే కాదు వారు చేసిన తప్పులను కూడ ఎత్తి చూపిస్తున్నది.

**నోవహు:**

గొప్పతనం – విశ్వాసం (హెబ్రీ 11:7)
పొరపాటు – అధిక మద్యపాని (ఆది 9:21)

**మోషే :**

గొప్పతనం – సాత్వికుడు (సంఖ్యా 12:3)
పొరపాటు – బండను కొట్టుట (నిర్గమ 20:11)

**దావీదు:**

గొప్పతనం – ధైర్యశాలి, హృదయానుసారుడు, దేవుని పట్ల ప్రేమ
పొరపాటు – వ్యభిచారం (1 సమూ 13:14, 16:7, 17:34–36,49, కీర్తనలు 18, 103 అధ్యాయములు)

# “నా జీవితములో దేవుని మేలులు”

నాగప్రసాద్, రాయవరం

నా పేరు నాగప్రసాద్, తూర్పుగోదావరి జిల్లా రాయవరం మండలం, మాచవరం గ్రామము. విగ్రహారాధన కుటుంబము, నేను ఒక్కడినే కుమారుడిని. చిన్నవయసులోనే చదువు మానేసి షాపులో పనికివెళ్తూ, పూజలు ఎక్కువగా చేస్తూ ఇష్టం వచ్చినట్లుగా తిరిగేవాడిని. ఇలా ఉండగా 1996లో వివాహమై, ఇద్దరు పిల్లలు పుట్టారు స్థిరత్వం లేకుండా ఉన్నాను. తరువాత మా ఊర్లోనే చిన్న వ్యాపారం మొదలుపెట్టాను కాని విచ్చలవిడిగా డబ్బు ఖర్చు పెడుతూ ఉండడం వలన ఆర్థికంగా చాలా నష్టపోయాను, అప్పుల పాలయ్యాను. నాకు ధైర్యం చెప్పి, సహాయం చేయడానికి ఎవరూ ముందుకి వచ్చేవారు కారు. రక్తసంబంధులు కూడా చేయి విడిచిపెట్టారు. ఏమి చేయాలో అర్థంకాక, నిరాశకు లోనై చనిపోవాలనే నిర్ణయం తీసుకున్నాను. ఆ సమయములో కొంతమంది స్నేహితులు విషయం తెలుసుకొని నా దగ్గరకు రావడం వలన దాని నుండి తప్పించబడ్డాను. తరువాత 2006వ సంవత్సరములో ఒక స్నేహితుని ద్వారా హైదరాబాద్‌కు వచ్చి బట్టలషాపులో జాయిన్ అయ్యాను. నా భార్యాపిల్లలు ఊరిలో మా ఇంటి వద్దనే ఉండుట వలన ఎప్పుడూ నాకు తిరిగి ఇంటికి వెళ్ళిపోవాలని అనిపించేది. ఇలా అనుకుంటూ ఉండగా మన పరిచర్యలో నాకు పరిచయమున్న సహోదరుడు నా స్నేహితుని ద్వారా నేను హైదరాబాద్‌లో ఉన్నానని తెలుసుకొని ఫోన్ చేశారు. నా పరిస్థితి గురించి తెలుసుకొని, బట్టల షాప్‌లో పని ఇప్పిస్తాను చేస్తావా అని అడిగారు. నా భార్యాపిల్లలను కూడా తీసుకొని రావచ్చు అని చెప్పారు. ఆ మాటలు నాకు చాలా సంతోషమును కలిగించాయి. వెంటనే షాప్‌లో పనిచేయుటకు జాయిన్ అయ్యాను. షాప్‌లో పనిచేస్తున్న సహోదరులు ప్రతి ఆదివారం ఆరాధనకు మన పరిచర్యకు వెళ్తూ ఉండేవారు. నన్ను రమ్మని అడిగేవారు, వచ్చేవారం వస్తాను అని ప్రతి వారం దాటవేస్తూ, మందిరమునకు వెళ్ళేవాడిని కాదు. ఒకరోజు నన్ను ఇక్కడికి తీసుకువచ్చిన సహోదరునితో కలిసి అనాజ్‌పూర్ పరిచర్యకు వెళ్ళాను ఆ వారములోనే హోల్‌నైట్ ప్రేయర్‌కి వెళ్ళాను. ఆ రోజు రాత్రి ప్రార్థనా సమయములో దైవసేవకులు చెప్పిన మాటలు, విన్న సాక్ష్యముల ద్వారా దేవుడు నాకు కూడా సహాయం చేస్తాడు అని అనిపించింది.

మనస్సులో నెమ్మది, సమాధానము అనిపించి, చాలా ధైర్యం కలిగింది. అప్పుడు నేను చేస్తున్న విగ్రహారాధనని విడిచి, యేసయ్యనే నమ్ముకొని, ఆయనతో జీవించాలనే తీర్మానం చేసుకున్నాను. నా భార్య, పిల్లలను కూడా హైదరాబాద్‌కు తీసుకొని వచ్చాను. తరువాత నాకు జాబ్ ఇచ్చిన సహోదరుడు చింతల్‌లో ఒక బట్టల షాప్‌ని కూడా

**ఏలియా:**

గొప్పతనం – విశ్వాసం (1 రాజులు 18 అధ్యాయం)

పొరపాటు – పిరికితనం (1 రాజులు 19 అధ్యాయం)

**పేతురు:**

గొప్పతనం – దేవుని కొరకు నిలబడాలనే ఆశ (మత్తయి 26:33)

పొరపాటు – ఉపేక్షించుట (మత్తయి 26:74)

**బైబిలు మూల విషయములు:**

**1. బైబిలు అనే పదం ఎలా వచ్చింది ?**

బైబిలు అనే పదం బిబ్లొస్ అనే గ్రీక్ పదం నుండి వచ్చింది. అనగా పుస్తకాల కలయిక.

**2. బైబిలు గురించి ఎవరు ఏమి చెప్పారు ?**

మొదటి శతాబ్దం నుండి ఇప్పటి వరకు ఉన్నవారు ఈ విధంగా చెప్పారు

**జార్జ్ వాషింగ్టన్:** బైబిలు లేకుండా లోకమును సరిగా పరిపాలించడం అసాధ్యం.

**అబ్రహాం లింకన్:** బైబిలు లేకుండా తప్పుకు మరియు ఒప్పుకు ఉన్న వ్యత్యాసమును మనము గ్రహించలేము. ఇది దేవుడు మనిషికి ఇచ్చిన అతి శ్రేష్ఠమైన బహుమానము.

**మార్టిన్ లూథర్:** లేఖనములు దైవానుసారముగా వచ్చినవి, వాటితో దేవుడు మాట్లాడుతారు, అవి దేవుని వాక్యములు, దేవుని వాక్యములు వినుటయు మరియు చదువుటయు అనేవి దేవుని స్వరమును వినుటతో సమానము.

**3. బైబిలు చరిత్ర:**

పాత నిబంధన : అబ్రహాము..... యోసేపు... మోషే.... సమూయేలు.... దావీదు...సొలోమోను ..... ఎజ్రా ..... మలాకి

నిశబ్ద కాలం 450 సంవత్సరములు

**కొత్త నిబంధన:**

బాప్తిస్మమిచ్చు యోహాను .... యేసు .... అపోస్తలులు ... శ్రమకాలం ... రెండవ రాకడ

4. బైబిలు యొక్క ముఖ్య ఉద్దేశ్యము ఏమిటి ?

1. లేఖనములు రక్షణను కలిగిస్తాయి (2 తిమోతి 3:15)
2. నిత్యజీవము అవగాహనను కలిగిస్తాయి ( 1 యోహాను 5:13)
3. నిరీక్షణను కలుగచేస్తాయి ( రోమా 15:4)
4. హెచ్చరిక చేస్తాయి ( 1 కొరింథీ 10:11)
5. సేవకుని సిద్ధపరుస్తాయి ( 2 తిమోతి 3:16)

# సులభమైన ప్రార్థన యొక్క శక్తి

**వాక్యము మరియు ఆత్మ :-**

మనము దేవునికి ప్రార్థించే ప్రార్థనలన్నింటిలో వాక్యమును జ్ఞాపకం చేస్తూ, మనము అడుగుచున్న వాటిని ఆయన చేయగల సమర్థుడు అనే విశ్వాసముతో ప్రార్థించినప్పుడెల్లా మన ప్రార్థన ప్రభావవంతంగా ఉంటుంది. ప్రభావవంతమైన ప్రార్థన ఆత్మలో ప్రార్థించేదిగా ఉండాలి. అనగా మనం సొంతంగా ప్రార్థించుటకు బదులుగా పరిశుద్ధాత్ముని నడిపింపునకు ఒప్పుకొనుట. మన ఆత్మీయ జీవితములలో సమతుల్యంగా మరియు బలంగా నిలువబడు క్రమంలో మనకు వాక్యము మరియు ఆత్మ రెండూ అవసరమైయున్నవి. వాక్యముతో సంబంధం లేకుండా ఆత్మతోనే నేను నడిపించబడుతున్నాను అని అసాధారణ అనుభవములను కోరుకొనుచూ, ఆత్మీయ విషయములలో గర్వించే వారిగా మారినట్లయితే మోసగింపబడు ఉద్రేకపూరితులమౌతాము. అదే సమయములో ఆత్మతో సంబంధం లేకుండా కేవలం వాక్యముపై మనస్సు ఉంచినట్లయితే ఆచార వ్యవహారములను పాటించే వారముగా తయారౌతాము. మనము వాక్యమును ఆత్మను రెండిటిని కలిగి ఉన్నప్పుడు సత్యమనే పునాదిని మరియు ఆనందమును, శక్తిని కలిగి ఉన్న ధృఢమైన, సమతుల్యమైన జీవితములను జీవిస్తాము. మనకు దేవుని వాక్యము యొక్క బలమైన పునాది మరియు ఆత్మ యొక్క ఆసక్తి, ఉత్సాహం అవసరమై యున్నవి. వాక్యమును అంగీకరిస్తూ, ఆత్మలో ప్రార్థించుట అనేది మనము దేవుని చిత్తప్రకారము ప్రార్థించునట్లుగా చేస్తుంది. మన ప్రార్థనలు ప్రభావవంతంగా ఉండునట్లుగానూ మన జీవితములలో గొప్ప ఫలములు ఫలించునట్లుగా కూడా ఇది చేస్తుంది.

దేవునికి ఆయన వాగ్దానములను జ్ఞాపకము చేస్తూ ప్రార్థించుట అనేది, ప్రార్థనలలో ఒక ఉత్తమ మార్గము. దేవుని వాక్యము దేవునికి చాలా విలువైనది, మనకి కూడా విలువైనదిగా ఉండాలి. **నీ పరిశుద్ధాలయము తట్టు నేను నమస్కారము చేయుచున్నాను నీ నామమంతటికంటె నీవిచ్చిన వాక్యమును నీవు గొప్పచేసియున్నావు. - కీర్తన 138:2**

దేవుడు తన నామము కంటే, తన వాక్యమును గొప్ప చేసియున్నాడని ఈ వచనం చెప్తుంది. దేవుడు వాక్యమునకు అంత విలువనిచ్చినప్పుడు, మనం ఆ వాక్యమును తెలుసుకొనుటలోను, చదువుటలోను, ప్రేమించుటలోను మన హృదయములలో లోతుగా నాటబడనిచ్చుటలోను, మరియు మన ప్రార్థనలలోను వాక్యమునకు ప్రథమ స్థానం ఇవ్వవలసి ఉన్నది. మనము వాక్యమును గౌరవించి, మనలను మనం దానికి అప్పగించుకున్నట్లయితే, దానిలో నిలిచియుంటాము. యోహాను 15:7 లో యేసు ఈ

విధంగా చెప్తున్నాడు. **"నాయందు మీరును మీయందు నా మాటలును నిలిచియుండినయెడల మీకేది యిష్టమో అడుగుడి. అది మీకు అనుగ్రహింపబడును."** ఈ వచనములో నిలిచియుండుట అనేది ప్రార్థించుటలోనూ మరియు ప్రార్థనకు జవాబులు పొందుటలోనూ మనం కలిగియున్న నమ్మకంపై ఆధారపడి ఉంది. దేవుని నోటి నుండి వచ్చే వాక్యం తప్ప మరేది మనలను బలంగా చేయలేదు. మనం వాక్యం వలన జీవించవలసి ఉన్నది. మనలో జీవిస్తూ, ప్రేమిస్తూ, నిలిచియుంటూ, విధేయత ద్వారా క్రియారూపకమై క్రీస్తుతో ఏకం చేస్తూ ఉండేది దేవుని వాక్యమే. మరియు మనకు ఇష్టమైన దానిని అడుగు హక్కును, శక్తిని ఇచ్చునది క్రీస్తులో నిలిచియుండుటయే, ఎంత నిలిచి ఉంటే అంత ప్రార్థనా శక్తిని పొందుతాము. యేసుక్రీస్తు జీవించు వాక్యమై యున్నాడు. **ఆదియందు వాక్యముండెను. వాక్యము దేవునియొద్ద ఉండెను. వాక్యము దేవుడై యుండెను. ఆయన ఆదియందు దేవునియొద్ద ఉండెను. సమస్తమును ఆయన మూలముగా కలిగెను. కలిగియున్నదేదియు ఆయన లేకుండ కలుగలేదు. ఆయనలో జీవముండెను; ఆ జీవము మనుష్యులకు వెలుగైయుండెను. - యోహాను 1:1-4** మనము వాక్యములో నిలిచియుండగా ఆయనలో నిలిచియున్నాము. ఇది మన ప్రార్థనలలో వర్ణించలేని శక్తిని తెస్తుంది.

**మనం వాక్యమందును, వాక్యం మనయందును నిలిచియుండుట అనేది ప్రార్థించుటలోనూ మనకు కలిగియున్న నమ్మకంపై ఆధారపడి ఉంది.**

**సేకరించబడింది (జాయిస్ మేయర్)**

**ఇంకా ఉంది**

**ముఖ్య గమనిక:**

మీ ప్రార్థనావసరతలకై ఎపఫ్రా మినిస్ట్రీస్ ఆఫీసు నందు
సోమవారం నుండి శనివారం వరకు
ఉదయం 10.00 గం॥ల నుండి సాయంత్రం 6.00 గం॥ల
వరకు సంప్రదించగలరు.

ప్లాట్ నెం.1, శాంతినగర్, భాగ్యలత కాలని,
వనస్థలిపురం, హైదరాబాద్ - 500 070
Ph: 040-24202227 Cell: 9666666249
email: mail2church@gmail.com

# తండ్రి హృదయాంతరంగము

**నా ప్రియమైన కుమారులారా / కుమార్తెలారా :-**

నేను ఎవరినో మీకు తెలియక పోయినను, మీరు మాత్రము నాకు తెలుసు
తల్లి గర్భములో పిండముగా రూపింపబడక మునుపే మిమ్మును ఎరిగితిని
తల్లి గర్భము నుండి మిమ్ములను ఉద్భవింపజేసితిని
మీ అంతరింద్రియములను కలుగజేసిన వాడను నేనే
మీరు నా స్వరూపమందు సృజించబడితిరి
మీ తల వెంట్రుకలన్నియు లెక్కించబడి ఉన్నవి
మీరు కూర్చుండుట, లేచుట నాకు తెలియును
మీ చర్యలన్నియు నాకు బాగుగా తెలియును
మీరు నా యందు బ్రదుకుచున్నారు, చలించుచున్నారు, ఉనికిని కలిగియున్నారు
మీ దినములన్నియు నా గ్రంథములో లిఖించబడియున్నవి,
ఎందుకనగా మీరు నా సంతానము
నేను మిమ్ములను కోపపడక, నా ప్రేమను మీ యందు కనపరచవలెనని కోరుచున్నాను.
శ్రేష్ఠమైన ప్రతి యీవిని నా చేతుల నుండి పొందుకొండి
మీ కన్న తండ్రి కంటే ఎక్కువగా మంచి యీవులను పరలోక తండ్రినైన నేను మీకు అనుగ్రహిస్తాను.
మీ ప్రతి అవసరతను తీరుస్తాను.
ఎందుకనగా మీరు నా బిడ్డలు, నేను మీ తండ్రిని
నేను మిమ్ములను శాశ్వతమైన ప్రేమతో ప్రేమించుచున్నాను
మీ యెడల నాకు ఉన్న తలంపులు బహు విస్తారములు
వాటిని లెక్కించిన యెడల అవి లెక్కకు మించినవై ఉన్నవి
మీకు మేలు చేయుట మానను
మరియు నేను బహు ఆనందముతో మీ యందు సంతోషించుచున్నాను
మీరు గ్రహింపలేని, గూఢమైన గొప్ప సంగతులను మీకు తెలియజేతును

నా సంకల్పమును బట్టి ముందుగా నిర్ణయించి, మిమ్ములను స్వాస్థ్యముగా ఏర్పరచుకున్నాను.

మీ పూర్ణహృదయముతో, పూర్ణాత్మతో నన్ను వెదికినప్పుడు నేను మీకు ప్రత్యక్షమవుదును

నన్ను బట్టి సంతోషించుడి, మీ హృదయ వాంఛలను తీర్చెదను

మీరు అడుగు వాటి కంటే, ఊహించు వాటి కంటే అత్యధికముగా కార్యములు చేయు శక్తి గలవాడను

మీలో కార్యసిద్ధి కలుగజేయువాడను

నేను నిత్యము మిమ్మును ఆదరించువాడను

మీ శ్రమలన్నిటిలో మిమ్మును ఆదరించే తండ్రిని

విరిగిన హృదయం గలవారికి ఆసన్నంగా ఉండువాడిని

గొర్రెల కాపరి తన గొర్రెను మోయునట్లు, మిమ్మును నా బాహువుతో కూర్చి రొమ్మున ఆనించుకొని మోయుదును

నేను మీ పక్షమై యుండగా, మీకు విరోధియైన వాడు ఎవడు ?

మరియు మీ అపరాధములను మీ మీద మోపను అని మీతో చెప్పుచున్నాను.

మీ కొరకు నా సొంత కుమారుని అనుగ్రహించడానికి వెనుదీయని నేను మీకు సమస్తమును అనుగ్రహించెదను

మిమ్ములను నా ప్రేమ నుండి ఏదీ ఎడబాపనేరదు

మీరు నా కుమారుడైన క్రీస్తుయేసును అంగీకరించిన యెడల నన్నును అంగీకరించినట్లే

మారుమనస్సు పొందు ఒక్క పాపి విషయమై, పరలోకమందు ఎక్కువ సంతోషము కలుగును

నేను నిన్న, నేడు, నిరంతరం ఏకరీతిగా ఉన్నవాడను

మారని, మార్పులేని, మార్పుచెందని వాడను

నేను ఎప్పటికీ మీ తండ్రిగా ఉంటాను

మీరు నా బిడ్డలుగా మార్పుచెందుతారా ? ఇది నా ప్రశ్న

నేను మీ కొరకు ఎదురు చూస్తూ ఉంటాను.

ప్రేమతో... మీ తండ్రి
సర్వశక్తుడైన దేవుడు

# గుడ్ & బ్యాడ్

| | | |
|---|---|---|
| 1. చింతించుట | - | గొప్ప నాశనకరమైన అలవాటు |
| 2. ఇచ్చుట | - | అధిక సంతోషము |
| 3. వ్యక్తిత్వము పోగొట్టుకొనుట | - | ఎంతో నష్టము |
| 4. సహాయము చేయుట | - | సంతృప్తిని ఇచ్చేపని |
| 5. స్వార్ధము | - | అసహ్యమును పుట్టించు వ్యక్తిత్వము |
| 6. ప్రోత్సాహము | - | గొప్పదైన చిన్న సహాయము |
| 7. భయము | - | జయించగలిగిన పెద్ద సమస్య |
| 8. సమాధానము | - | చక్కటి నిద్రకు మందు |
| 9. ప్రేమ | - | జీవితములపై అధిక ప్రభావమును చూపించే శక్తి |
| 10. నిరీక్షణ లేకపోవుట | - | అన్నిటి కంటే చెడ్డ విషయం |
| 11. విశ్వాసము | - | తరగని ఆస్థి |
| 12. నేను చేయగలను | - | ఆత్మ విశ్వాసముతో కూడిన మాట |
| 13. నాలుక | - | మరణకరమైన ఆయుధం |
| 14. దేవుడు | - | జీవితంలో అతి ప్రాముఖ్యమైన విషయం |




# బైబిల్ క్విజ్ -46

ఈ క్రింది ప్రశ్నలకు సరైన జవాబులు వ్రాయండి.
(రాజుల గ్రంథం నుండి ఇవ్వబడినవి)

**1.** గర్భిణులందరి గర్భాలను చింపిందెవరు?

**2.** రోగంతో మంచం మీద పడియున్న ఎలీషాను దర్శించిన రాజు ఎవరు?

**3.** తన వస్త్రాలను చింపుకొని ద్రోహము, ద్రోహము అని కేకలు వేసిన స్త్రీ ఎవరు?

**4.** కొలను త్రవ్వించి కాలువ వేయించి పట్టణంలోనికి నీళ్ళను రప్పించిన రాజు ఎవరు?

**5.** "ఈ దినము శ్రమయు, శిక్షయు, దూషణయు గల దినము" అని చెప్పిందెవరు?

**6.** ఏడు సంవత్సరాల ప్రాయంలోనే రాజుగా మారిన వ్యక్తి ఎవరు?

**7.** మోషే తయారుచేసిన ఇత్తడి సర్పమును ముక్కలుగా విరగగొట్టింది ఎవరు?

**8.** మరణం వరకు కుష్ఠురోగిగా యెహోవా చేత బాధించబడిన రాజు ఎవరు?

**9.** ఎవరి గడియారపు పలక మీద నీడ **10** మెట్లు వెనక్కి వెళ్ళింది?

**10.** "నీళ్ళలో ఒక కొమ్మను వేయగా గొడ్డలి తేలెను" ఈ అద్భుతం చేసిన ప్రవక్త పేరేమిటి?

ఈ ప్రశ్నలకు సరైన సమాధానములు జూన్ 15వ తేదీ లోపు మాకు వ్రాసి పంపించండి. సరైన సమాధానములు వ్రాసిన వారి పేర్లు జూలై 2016 పత్రికలో ప్రచురించబడతాయి.

**పంపవలసిన చిరునామా :- ఎడిటర్ - స్పర్శ,** ఎపఫ్రా మినిస్ట్రీస్, ప్లాట్ నెం.1, శాంతి నగర్, వాటర్‌ట్యాంక్ ఎదురుగా, భాగ్యలతకాలని, వనస్థలిపురం, హైదరాబాద్ – 500 070.

**బైబిల్ క్విజ్ – 45 జవాబులు (2 సమూయేలు గ్రంథం) :**

1. సౌలు, యోనాతాను (1:23)
2. అమాలేకీయునితో దావీదు చెప్పాడు (1:16)
3. ఆశాహేలు (2:18)
4. దావీదు (3:39)
5. హీరాము (5:11)
6. బెనాయా (23:20)
7. అహీతోపెలు (17:23)
8. హానూను (10:4)
9. ఇత్తయి (15:21)
10. అహీతోపెలు (15:31)

**బైబిల్ క్విజ్ – 45 ప్రశ్నలకు సరియైన జవాబులు వ్రాసి పంపిన వారి పేర్లు :**

సువర్ణ, సునీత(రెంటల), వినోద్ కుమార్, మల్లిక, షీబా, సుశీల, సౌజన్య, వీణ, లక్ష్మి, చంటి, డేవిడ్, రాజ్యం, కమలాకుమారి, రాజు ఫ్లోరెన్స్, ఐజాక్ కుమారి, పాపరమేష్, కొర్నేలీ.

# జన్మదిన శుభాకాంక్షలు

క్రీస్తునందు ప్రియులైన వారికి శుభమని చెప్పి వ్రాయునది.
తండ్రియైన దేవుని నుండి కృపయు, సమాధానము మీకు కలుగును గాక !
ఈ పత్రిక ద్వారా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము.

**" నీ దేవుడైన యెహోవా కన్నులు సంవత్సరాది మొదలుకొని సంవత్సరాంతము వరకు ఎల్లప్పుడు మీ జీవితముల మీద ఉండును గాక ! "**

## మే - జూన్

**భాగ్యలత** : గోపాలం, జయంతి, శిరీష, అశోక్‌కుమార్, సాయిలత, రమేష్, దానియేల్‌రాజ్, భీమశంకరరావు, అరుణ్‌కుమార్, జ్యోతి, సుజాత, శ్రీలత, మల్లిక, గ్లోరియరాజ్, శ్రీలక్ష్మి, రవితేజ, మధురిమ, సుశాంతి, మార్త, సామ్యేల్, గౌతమి, వాణి, నాగరాజు, రూతు, సలోమి, మేఘన, బసవపూర్ణమ్మ, నవ్య, అంజలి, సాయికుమార్, సద్గుణ, రఫీ, శారదకుమారి, రాజేష్, దుర్గప్రసన్న, పూజ, ఆషా, అమలజ్యోతి, మానస, తిరుపతిరావు, మనోజ్, మణి, జాషువా, ప్రవల్లిక, నితేష్, మధుసూధన్‌రెడ్డి, విజయవందన, నవ్యక, కృపాజ్యోతి, రాజేశ్వరి, మనుజ, గాయత్రి, సూర్యప్రభ, గిద్యోను, ప్రీతి, రోసీప్రకాశ్, శాంతి, ఫ్రాన్సిస్, వెంకటేశ్వరరావు, కౌముది, అవినాష్, వసంతరాణి, అనిత, శేషగిరి, విజయకుమారి, హేమాంబరావు, కనకదుర్గ, సంధ్యారాణి, అగస్టీనా, జోజిబాబు, ఆదిలక్ష్మి, వెంకటేష్, లావణ్య, శ్రీను, కృష్ణకళ్యాణ్, బాబు, వివేక్, శేఖర్‌బాబు, వినయ్‌కుమార్, విజయలక్ష్మి, అనిల్‌కుమార్, కిరణ్, రామకృష్ణ, నందిని, మేరీరత్నం, ఆనంద్‌రాజ్, నవీన, జాన్, హారిక, పాల్‌రాజ్, వీరలింగం, జయరాజు, ఫిలిప్పు, మన్యం, ప్రియాంక, మధుబాల, గీతాసాత్విక, ప్రశాంతి, జగన్, శారా, సుధ, మాధవి, మేరీఫాతిమా, ధన్యత, లక్ష్మి, గీత, దానియేలు, శైలేష్, సుబ్బారావు, వెంకట్, ప్రశంస, మమత, శేఖర్ (సింగపూర్)

**చింతల్** : విజయ, సాత్విక్, శామ్సన్, సాల్మన్‌రాజ్, జీవా, రమ్య, శ్రీనివాసరావు, జగన్‌మోహన్‌రావు, అనూష, లత, గోపీచంద్, ఐజాక్‌కుమారి, వెన్నెల, నిహారిక, రవీందర్, జాన్సన్, సురేష్‌బాబు, స్వర్ణలత, మల్లేశ్వరి, సంధ్యారాణి, ప్రజ్ఞ, సునీత, ఆనంద్‌కుమార్, బాబూరావు, అభిషేక్, మరియ, బెంజిమన్, రాధాకృష్ణ, దేవకిరణ్, విజయమ్మ, సురేంద్ర, ఎలిజబెత్‌రాణి, వివేకవతి, నిర్మల, ప్రశస్థ, ఎస్తేరురాణి, రూతమ్మ, జీవమణి, జగన్, విజయ్, కృపారాణి.

**అనాజ్‌పూర్** : జీవన్‌కుమార్, మృణాళిని, మహాలక్ష్మి, ఆంద్రెయ, జోషువా, నరసింహ, రాజ్‌కుమార్, రత్నాకర్, కారుణ్య, సుజిత్‌కుమార్, బ్లెస్సీ, మరియమ్మ, మేరిసియోనా, స్టెల్లారాణి, మృదుల, వినయ్, ప్రశాంతి, నరేష్, సుదీన షారోన్, విశేష.

**ఇ.సి.ఐ.యల్** : విజయ్‌కుమార్

**"స్పర్శ"** అనే మన ద్విమాస పత్రిక సంవత్సర చందా రూ. 100/- లు, జీవితకాల చందా రూ. 2000/- లు మరియు విదేశములకు సంవత్సరమునకు **US $ 40.**

చందాదారులు కావలసిన వారు **ఎపఫ్రా మినిస్ట్రీస్ ట్రస్ట్, హైదరాబాద్** (Epaphras Ministries Trust, Hyderabad) పేరున **డి.డి/మనిఆర్డర్** తో పాటు మీ పూర్తి వివరములు ఈ ఫారములో నింపి మా చిరునామాకు పంపించగలరు.

1. పూర్తి పేరు: ______________________

2. చిరునామా: ______________________

______________________

______________________

పిన్ కోడ్: ______________________

<u>మీ ప్రార్థనావసరతలు:</u>

______________________

______________________

______________________

______________________

మా చిరునామా:
**ఎపఫ్రా మినిస్ట్రీస్,** ప్లాట్ నెం. 1, శాంతి నగర్, వాటర్‌ట్యాంక్ ఎదురుగా,
భాగ్యలత కాలని, వనస్థలిపురం, హైదరాబాద్-70, ఫోన్: 040-2420 2227



# ఛార్లెస్ ఫిన్నీ

జోనాతాన్ ఎడ్వర్డ్స్, జార్జ్‌విట్‌ఫీల్డ్‌ల కాలంలో అమెరికా ఉజ్జీవించబడింది, కాని కాలక్రమేణా భక్తి సన్నగిల్లి పోయింది. ఎక్కడ చూచినా అల్లరులు, ప్రాంతీయ విభేదాలు ఎక్కువై అనేక మంది తప్పుడు బోధలు చేసి, సంఘమును కూడా తప్పుదారి పట్టిస్తున్న పరిస్థితులలో ఛార్లెస్ ఫిన్నీ బాప్తిస్మమిచ్చు యోహాను వలె పరిశుద్ధాత్మ అగ్నితో సువార్తను బోధించుటకు పూనుకున్నాడు.

ఛార్లెస్ ఫిన్నీ 1792వ సం॥ ఆగస్టు 29వ తేదీన లిబ్‌ఫీల్డ్ కౌంటీలోని వారెన్ నగరమందు జన్మించాడు. ఇతని తండ్రి అయిన సిల్విస్టర్ ఫిన్నీ అమెరికాలోని ఒక వ్యవసాయదారుడు. తరువాత వారు న్యూయార్క్ రాష్ట్రములోని ఒనీడా కౌంటీకి తరలివెళ్లారు. 29 సం॥ల వయసు వరకు ఛార్లెస్ ఫిన్నీ ఉపాధ్యాయుడుగా, న్యాయవాదిగా పనిచేస్తూ, భక్తి సంబంధమైన విషయములను ఏమీ పట్టించుకోలేదు. అప్పుడప్పుడు ఫిన్నీ గుడికి వెళ్లి ప్రసంగాలు వినేవాడు గాని అవి అతనికి ఎంత మాత్రము రుచించలేదు.

ఆడమ్స్ విశ్వవిద్యాలయమునకు ఫిన్నీ న్యాయశాస్త్ర విద్యను చదువుకోవడానికి వెళ్లినప్పుడు బైబిల్ దేవుని సత్యవాక్యం అని తేటగా గ్రహించాడు. 1821 సం॥శరద్‌ఋతువు నందు ఒక ఆదివారపు సాయంత్రం తన ఆత్మ రక్షణను గురించి దేవునితో సమాధానపడాలని నిశ్చయించుకొని, మూడు దినముల తరువాత ప్రార్థిస్తుండగానే తన హృదయం నిండా గొప్ప ప్రశాంతత ఆవరించి పాప భారం పూర్తిగా తొలగిపోయింది. ఫిన్నీ మారుమనసు పొందిన రోజునే బహుబలంగా పరిశుద్ధాత్మాభిషేకం కూడా పొందాడు. “నేను క్రీస్తు విశ్వాసిగా మార్పునొందినచో సువార్తను ప్రకటిస్తాను” అనే భావనతో అనేక గ్రామములను, పట్టణములను తిరుగుచూ దేవుని సువార్త ప్రకటిస్తూ ముందుకి సాగుచుండెను.

ఫిన్నీ యొక్క ప్రసంగముల వలన అనేకులు మార్పు చెంది దేవుని స్వంత రక్షకునిగా అంగీకరించుట మాత్రమే కాక, బలమైన ఉజ్జీవమును కూడా పొందుకున్నారు. ఫిన్నీ సువార్తసేవా విషయంలో కేవలం సంసిద్ధత గలవాడు మాత్రమే అయ్యుండి ప్రార్థనా హీనుడిగా ఉండలేదు. బోధించే అంశమును మోకాళ్ళ ప్రార్థన ద్వారా సంపాదించి, ఆత్మ ప్రేరేపణ ద్వారా ప్రసంగములను చేసేవాడు. ఇటువంటి ప్రసంగములు ప్రజలలో శక్తివంతముగా పనిచేసేవి. కొన్నిసార్లు ఆత్మల భారము వలన ఎంతగానో కృంగిపోయి, ఎడతెగకుండా ప్రార్థన చేసేవాడు. ఆయన ఇహలోక జీవితంలోని ఆఖరు దినము ఒక ప్రశాంత పరిశుద్ధ దినము. దగ్గరగా నున్న సంఘములో సాయంత్రపు ఆరాధనలో మొదటిగా వినబడే సంగీతం కోసం ఆయన భార్యతో కలిసి వెళ్లి తిరిగి వచ్చుచుండగా, గుండెనొప్పి ప్రారంభమయ్యింది. కొన్ని గంటలు హృద్రోగముతో బాధపడిన తరువాత 1875వ సం॥ ఆగస్టు 16వ తేదీన ప్రభువు నందు నిద్రించారు.

అయితే ఫిన్నీలో మండిన దేవుని అగ్నిజ్వాల మాత్రం ఆరిపోలేదు. ఆయన కాలంలోనే అది లక్షలాది మంది అమెరికన్లను, బ్రిటీషువారిని మండించింది. ఈ అగ్ని తరువాత తరముల వారికి కూడ పాకి నేటికీ అనేక మంది విశ్వాసులలో మండుతూనే ఉన్నది. ఈ అగ్ని ఎన్నడు ఆరిపోదు. ఎవరును దానిని ఆర్పజాలరు.

2016, మార్చి 25వ తేదీ గుడ్ ఫ్రైడే ఆరాధనలో పాల్గొనిన దేవుని ప్రజలు





# ఎపఫ్రా మినిస్ట్రీస్

ప్లాట్ నెం.1, శాంతినగర్, భాగ్యలత కాలని,
వనస్థలిపురం, హైదరాబాద్ - 500 070
Ph: 040-24202227 Cell: 9666666249
email: mail2church@gmail.com | web: www.epaphra.org

*Published by:* T.Epaphras, Plot No.1, Shanti Nagar, Opp.Water Tank, Bhagyalatha Colony, Vanasthalipuram-500070, Hyderabad.
*Printed by:* Vamsi Art Printers, Lakdikapool, Hyderabad (AP) | *Editor:* Bro. T.Epaphras